**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 01.05.2017.**

**చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు నగరంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల (వారి ఒకరోజు వేతనం) ఆర్ధిక సహాయం**

విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా లేక పదవీవిరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్ధిక సహాయం ఉండదు. దీని వలన మరణించిన/పదవీవిరమణ చేసిన హోంగార్డు కుటుంబాలు ఆర్ధిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఆ చనిపోయిన/ పదవీవిరమణ చేసిన వారి కుటుంబానికి అందించేందుకు గత కొంతకాలంగా హోంగార్డు అసోసియేషన్ ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నంలో భాగంగా తమ విన్నపములను పై అధికారులకు విన్నవించగా వెంటనే నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతంసవాంగ్ ఐ.పి.ఎస్ గారు సహృదయంతో అంగీకరించి, అనుమతి ఇవ్వడం జరిగింది.

ఈ నేపథ్యంలో తోట్లవల్లూరులో విధులు నిర్వహిస్తూ ది.07.08.2016న అనారోగ్యంతో (గుండెపోటు) మృతి చెందిన జే.యల్.ఎస్.ప్రసాద్ (హెచ్.జి. 637) సతీమణి శ్రీమతి చాముండేశ్వరికి రూ.4,08,400/-లకు మరియు ది.10.01.2017న ఒన్‌ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ రోడ్డు యాక్సిడెంట్‌లో మరణించిన బి.బద్రు (హెచ్.జి. 79) సతీమణి శ్రీమతి కళావతికి రూ.4,04,800/-లకు వారికి చెక్కు రూపంలో నగదును పోలీస్ కమీషనర్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

ఈ కార్యాక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్. గారితో పాటు, డిప్యూటీ పోలీస్ కమీషనర్లు, శ్రీ జి.వి.జి.అశోక్ కుమార్ ఐ.పి.యస్. గారు, హోంగార్డ్స్ కమాండెంట్ శ్రీ పి.ప్రకాశరావు, డి.ఎస్.పి. శ్రీ సి.హెచ్. రామకృష్ణగారు, హోంగార్డ్స్ ఆర్.ఐ. శ్రీ రామకృష్ణ గారు మరియు హోంగార్డు అసోషియేషన్ అధ్యక్షులు శ్రీ వి. శేషాచార్యులు మరియు కార్యవర్గ తదితరులు పాల్గొన్నారు.

-- xx --